# ఊరూరా ఉత్సాహంగా..



దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ప్రచారం
- పదేళ్లలో చేసిన అభివృద్ధి, పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు
- గ్రామగ్రామాన జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని అభ్యర్థన

దంతాలపల్లి, నవంబర్ 15: బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం ఊరూరా ఉత్సాహంగా కొనసాగుతున్నది. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ప్రజలకు వివరిస్తున్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం, రామునుజపురం, దాట్ల, కుమ్మరికుంట్ల, దంతాలపల్లి, తూర్పుతండా, ఆగపేట గ్రామాల్లో బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌కు మద్దతుగా బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, జిల్లా నాయకుడు నూకల గౌతమ్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మరాపు వేణు, మహిళా అధ్యక్షురాలు గిర్వాణి, బొడ్లాడ సర్పంచ్ సుష్మాగౌడ్, వీరబోయిన మమత పాల్గొన్నారు.



దంతాలపల్లి: తూర్పుతండాలో మ్యానిఫెస్టో వివరిస్తున్న మహిళా నాయకులు

### ‘రెడ్యా’కు ఓటేసి అభివృద్ధికి అండగా ఉందాం

మరిపెడ: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేసే బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, పార్టీ నాయకులు పానుగోత్ రాంలాల్, పానుగోత్ సూజాతా వెంకన్న అన్నారు. బుధవారం రెడ్యానాయక్ గెలుపు కోరుతు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేలోత్ వస్రం, సయ్యాద్ లతీఫ్, వీరన్న, రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

కురవి: గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్ పార్టీకి గిరిజనులందరూ అండగా నిలవాలని కంచర్లగూడెం గ్రామ సర్పంచ్ బానోత్ బుజ్జి బద్రు, పార్టీ గ్రామ అధ్యక్షుడు డీఎస్ బాలు అన్నారు. బుధవారం తండాలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఉపసర్పంచ్ డీఎస్ స్వప్న, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బానోత్ రమేశ్, జ రవి, మాజీ సర్పంచ్ జుంకీలాల్, మాజీ ఉపసర్పంచ్ బోయి, బానోత్ గణేశ్, బీ శీను, జీ శీను, ఎం నరేశ్, రమేశ్, బీ కిషన్, సీ జయమ్మ పాల్గొన్నారు.



15వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వీరన్న, నాయకులు

## కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

**మున్సిపల్ చైర్మన్ వీరన్న**

డోర్నకల్, నవంబర్ 15: సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేస్తున్నారని, డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. బుధవారం 5, 11, 15వ వార్డుల్లో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో నిలిపారని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు కాలా మౌనికాజైన్, కాలా సురేందర్ కుమార్‌జైన్, పార్టీ నాయకులు మాన్యు పాట్ని, కాలా యశోధర్‌జైన్, ధరావత్ కృష్ణ, సుర మధు, అఖిల్ ఉల్లా, పిల్లల శ్రీనివాస్, గౌస్ పాషా పాల్గొన్నారు.



తెల్లబండ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బాలూనాయక్





మరిపెడ: మున్సిపల్ కేంద్రంలో ప్రచారంలో పాల్గొన్న రాంలాల్, నాయకులు, తానంచర్లలో ప్రజాప్రతినిధులు..



కురవి: కంచర్లగూడెంలో ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి

**ఎంపీపీ బాలూనాయక్**

డోర్నకల్, నవంబర్ 15: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌తోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి జరిగిందని ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం తెల్లబండ తండాలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలు చేసి గిరిజనులకు రాజ్యాధికారం కట్టబెట్టినట్లు వివరించారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో పల్లెల రూపురేఖలు మార్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ శ్రీను, ఉప సర్పంచ్ రఘు, పార్టీ నాయకులు హనుమ, రఘు, సత్యం, సర్వన్, ముకుంద, చందు, రెడ్డి, రమేశ్, ఉపేందర్, బాలు, నరేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు

### సైదులురావుకు ఘన నివాళి

గార్ల, నవంబర్ 15: మండల కేంద్రంలోని మంగపతిరావు భవనంలో సీపీఎం నాయకుడు సైదులురావు 21వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులురావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కందునూరి శ్రీనివాస్, శ్రీను, సర్వర్, మల్లయ్య, అశోక్, లక్ష్మణ్, వీరభద్రం పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ‘రెడ్యా’ను గెలిపించాలి

నర్సింహులపేట, నవంబర్ 15: బీఆర్ఎస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, పార్టీ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు కోరారు. బుధవారం నర్సింహులపేట, పెద్దనాగారం, అజ్మీరతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరిన్ని పథకాలు అందుతాయని, రైతు సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి చేసిందన్నారు. మ్యానిఫెస్టోతో నిరుపేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలు మార్చి అభివృద్ధి చేశారన్నారు. ప్రచారంలో సర్పంచ్, వేముల రజితారెడ్డి, ఉప సర్పంచ్ కర్ల నాగన్న, లింగన్న, శ్రీశైలం, రంగన్న, చంద్రశేఖర్, రమేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**డీఆర్డీవో సన్యాసయ్య**

డోర్నకల్, నవంబర్ 15: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని డీఆర్డీవో సన్యాసయ్య అన్నారు. బుధవారం డోర్నకల్ రైల్వే స్టేషన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీ సెంటర్‌లో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనకు రాజ్యాంగం కల్పించి హక్కు ఓటు అని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలన్నారు. డోర్నకల్‌లో గతంలో ఓటింగ్ శాతం తగ్గిందని, ఈ సారి వంద శాతం ఓటింగ్ వేసేందుకు అధికారులు అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఏపీఎం శంకర్‌నాయక్, సీడీపీవో ఎల్లమ్మ, డీటీ వీరన్న, పీహెచ్‌సీ వైద్యాధికారిణి సద్విజ, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నర్సింహారావు, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణ, సిబ్బంది

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

డోర్నకల్, నవంబర్ 15: గుడుంబా స్థావరాలపై జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బుధవారం దాడులు చేశారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లబండ తండా, పెరుమాండ్ల సంకీస, మన్నెగూడెం గ్రామాల్లో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామని, 90 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 1600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై హరీశ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నర్సింహారావు, ఇబ్రహీం పాల్గొన్నారు.



గాంధీ సెంటర్‌లో అవగాహన కల్పిస్తున్న డీఆర్డీవో సన్యాసయ్య